పేదలు సన్నబియ్యంతో భోజనం చేయాలి

- ఎక్సైజ్, పర్యాటక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు

పాన్‌గల్‌లో సన్నబియ్యం పంపిణీలో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

పాన్‌గల్, ఏప్రిల్ 4 : పేదలు సైతం సన్న బియ్యంతో భోజనం చేయాలనే ఉన్నత లక్ష్యంతో రాష్ట్రప్రభుత్వం తెల్లరేషన్ ఉన్న ప్రతి కుటుంబానికి ఒక్కొక్కరికి నెలకు 6కి లోల చొప్పున ఉచితంగా నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ చేస్తుందని ఎక్సైజ్, పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మండలంలోని రేమద్దుల, కిష్టాపూర్ తండా, గోప్లాపూర్, అన్నారం గ్రామాల్లో జాతీయ ఉత్పత్తి కేంద్రాల్లో శుక్రవారం సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ అర్హులైన రైతులకు రూ.2లక్షల లోపు రుణమాఫీ కానీ వారు, రూ.200 వరకు ఉచిత కరెంట్, రూ.500 సిలిండర్ రానీ వారు దరఖాస్తు ఇవ్వాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కోసం ఎవరికి లంచం ఇవ్వరాదని ప్రజలకు సూచించారు. నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం నూతనంగా తెచ్చిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం మండలకేంద్రంలోని రైతు వేదికలో లబ్ధిదారులకు మంజూరైన కల్యాణ లక్ష్మి చెక్కులను మంత్రి జూపల్లి పంపిణీ చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, డీఆర్‌డీవో ఉమాదేవి, జిల్లా పౌర సరఫరా అధికారి విశ్వనాథ్, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ గోవర్ధన్‌సాగర్, తాసీల్దార్ సత్యనారాయణరెడ్డి, ఎంపీడీవో గోవిందరావు, మాజీ జెడ్పీటీసీ రవి, మాజీ ఎంపీపీ వెంకటేశ్‌నాయుడు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

పలువురికి మాజీ మంత్రి పరామర్శ

పుల్లారెడ్డి కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

పెద్దమందడి, ఏప్రిల్ 4: మండలంలోని అమ్మపల్లె గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ విట్టా పుల్లారెడ్డి ఇటీవల మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రిని రంజన్‌రెడ్డి గ్రామానికి చేరుకొని మృతుడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా మద్దిగట్లలో అనారోగ్యంతో బాధపడుతున్న ఉద్యమకారుడు శాంతిరెడ్డిని పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం బీఆర్ఎస్ నాయకుడు ప్రసాద్‌సాగర్ కొన్న కోడెలను తిలకించి అభినందించారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

వనపర్తి మండలం చిమనగుంటపల్లి గ్రామానికి చెందిన శివయ్య గురువారం విద్యుత్ షాక్‌కు గురై మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభు త్వ జనరల్ దవాఖానకు వెళ్లి వారికు టుంబ సభ్యులను పరామర్శించారు. రఘుపతిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బుచ్చిలింగం, కుమార్‌యాదవ్, శివారెడ్డి, రఘువర్ధన్‌రెడ్డి, భగవంతు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు పేదలకు వర్తింపజేస్తాం

రామాపురంలో సన్న బియ్యం పంపిణీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే విజయుడు

- అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

అయిజ రూరల్, ఏప్రిల్ 4 : ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు వర్తించే విధంగా చర్యలు తీసు కుంటామని ఎమ్మెల్యే విజయుడు పేర్కొన్నారు. మండలంలోని సంకాపురం గ్రామంలోని రేషన్ దుకాణంలో శుక్రవారం సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నర్సింగరావు, రాముడు, నర్సింహారెడ్డి, చిన్న హన్మంతు, సుందర్‌రాజు, తాసీల్దార్ జ్యోతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

పేదలు వినియోగించుకోవాలి

వడ్డేపల్లి, ఏప్రిల్ 04 : సన్నబియ్యం పథకాన్ని పేదలు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే విజయుడు అన్నారు. మండలంలోని రామాపురంలో శుక్రవారం ఆయన సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించారు. కొత్త కార్డులు వచ్చాయా, గ్రామంలో ఎన్ని రేషన్ కార్డులు ఉన్నాయ ని రేషన్ డీలర్లను అడిగి తెలుసుకున్నారు.

రాజోళిలో..

రాజోళి, ఏప్రిల్ 4 : మండల కేంద్రంలో ఎమ్మెల్యే విజయుడు సన్నబియ్యం పథకాన్ని శుక్రవారం ప్రారంభించారు. అనంతరం అకాల వర్షం కారణం గా పంటలు నష్టపోయిన రైతులతో మాట్లాడారు. ప్రభుత్వం నష్టపరిహారం రైతులకు ఇవ్వాలని రైతులు ఎమ్మెల్యేను కోరారు. తాసీల్దార్ రామ్మోహన్, సివిల్ సప్లై అధికారులు ప్రశాంత్ గౌడ్, గోపాల్, అభిషేక్‌రెడ్డి పాల్గొన్నారు.

రేషన్‌కార్డులే ఇయ్యలే.. సన్న బియ్యం ఎట్లిస్తరు

- బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కుర్వ పల్లయ్య

అయిజ, ఏప్రిల్ 4 : కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా ఒక్క రేషన్‌కార్డు ఇయ్యలేదని, రేషన్ కార్డులు ఇయ్యకుండా సన్న బియ్యం ఎట్ల పంపిణీ చేస్తరని బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కుర్వ పల్లయ్య రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. శుక్రవా రం అయిజ పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. రేషన్‌కార్డులు ఇయ్యకుండా సన్న బియ్యం పంపిణీ పేరుతో ఫొటోలకు ఫోజులిస్తూ ప్ర జలను మభ్యపడుతున్నారని రేవంత్‌రెడ్డిపై మండిపడ్డారు. ఇందిరమ్మ ఇండ్లు, ఫించన్ల పెంపు, రేషన్ కార్డులు ఇస్తామని ప్రజల నుంచి పలు మార్లు దరఖాస్తులు స్వీకరించి బుట్టదాఖలు చేశారని అన్నారు. మార్చి 31లోపు రైతు భరోసా వంద శాతం పూర్తిచేస్తామని హామీ ఇచ్చిన రేవంత్‌రెడ్డి అమ లు చేయకపోవడంతో తక్షణమే రాజీనా మా చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్వీ పట్టణ మాజీ అధ్యక్షుడు కుర్వ వీరేశ్, చక్రవర్దన్ రెడ్డి, దర్జి వీరేశ్, రాజు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

పాస్‌పోర్టు పోయినది
నేను ATHIYA BEGUM D/o NIZAMUDDIN, వయస్సు 33, నివాసం: H.No: 27-19, నిమ్మబావి గడ్డ, బాదేపల్లి గ్రా., జడ్చర్ల మం., మహబూబ్‌నగర్ జిల్లా, నా యొక్క Passport No: W4074607, తేది: 14-03-2025 రోజున మా ఇంటి నుండి కావేరమ్మ పేటకు బైక్‌పై వెళ్ళుతుండగా మార్గమధ్యలో పడిపోయినది ఎంతకు వెతికినా దొరకలేదు. కావున ఎవరికైనా దొరికినచో ఈ క్రింది సెల్ నెంబర్ కి సంప్రదించండి
7995688313

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అర్జెంటుగా కావలెను
★అర్జెంటుగా సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. వసతి సౌకర్యం కలదు. మంచి జీతం కలదు. సంప్రదించండి: 9392663777, 9246663777.
NT-329238

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

సన్న బియ్యం రవాణా, పంపిణీ వేగవంతం చేయాలి

- మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీఎస్ శాంతికుమారి వీసీకి హాజరైన అధికారులు

వనపర్తి టౌన్, ఏప్రిల్ 4 : రేషన్ దుకాణాలకు సన్న బియ్యం రవాణా, పంపిణీ వేగవంతం చేయాలని , నూతన ఆహార భద్రత కార్డు (రేషన్‌కార్డు)లు దరఖాస్తుల పరిశీలనను త్వరగా పూర్తిచేయాలని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో కలిసి మంత్రి ఉత్తమకుమార్‌రెడ్డి సన్న బియ్యం సరఫరాపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీసీ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రవాణా కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించి సన్న బియ్యం రవాణాపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లాస్థాయిలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు పేదలతో కలిసి ప్రభుత్వం సరఫరా చేస్తున్న సన్న బియ్యంతో భోజనం చేయాలని మంత్రి సూచించారు. అనంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీ కారణంగా రేషన్ దుకాణాల వద్ద ఒకేసారి డిమాండ్ పెరిగిపోంతున్నందున బియ్యం రవాణాను వేగవంతంగా చేయాలని, రేషన్ దుకాణాల వద్ద అవసరమైన మేర బియ్యం అందుబాటులో ఉండాలని సూచించారు. సన్న బియ్యం పంపిణీపై ప్రభుత్వం చిత్తశుద్ధి చాటేలా విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. నూతన ఆహార భద్రత కార్డుల దరఖాస్తు పరిశీలన ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. అనంతరం జిల్లా నుంచి కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని రేషన్ దుకాణాలకు వేగంగా సన్న బియ్యం పంపిణీ చేయాలని సూచించారు. సన్న బియ్యం రవాణాను , నూతన ఆహార భద్రత కాడ్డల దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల డీఎం జగన్‌మోహన్ పాల్గొన్నారు.

రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు కృషి

- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

కోనుగోలు కేంద్రాన్ని ప్రారంభం చేస్తున్న ఎమ్మెల్యే

అమరచింత, ఏప్రిల్ 4: ఆత్మకూర్‌ను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేసేందుకు తన శక్తి మేరకు కృషి చేస్తానని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి వెల్లడించారు. గురువారం ఆయన ఆత్మకూర్ పట్టణంలోని ఆరో వార్డు రేషన్‌షాప్, అమరచింత మండలంలోని చంద్రఘడ్‌లోని రేషన్‌షాప్‌లో సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించి మాట్లాడారు. అంతకు ముందు ఆయన పీఏసీసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కోనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఆత్మకూర్ పట్టణంలోని వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆత్మకూర్, అమరచింత మండలాల కాంగ్రెస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతోనే సత్ఫలితాలు

అమరచింత, ఏప్రిల్ 4: క్రమశిక్షణతోనే విద్యార్థులు సత్ఫలితాలు సాధించగలరని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. శుక్రవారం పట్టణంలోని విశ్వభారతి ఉన్నత పాఠశాల 30వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పాఠశాల స్థాపించి 30 వసంతాలు పూర్తిచేసుకున్న నేపథ్యంలో కరస్పాండెంట్ బాలరాజు, ప్రిన్సిపాల్ చంద్రయ్య ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు నాగరాజుగౌడ్, ఉపాధ్యాయ బృందం, బోదనేతర సిబ్బంది, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి: డీఈవో

ఖిల్లాఘణపురం, ఏప్రిల్ 4: విద్యార్థులకు ప్రభుత్వం అందించే మధ్యాహ్న భోజనాన్ని నాణ్యవంతంగా అందించాలని డీఈవో అబ్దుల్ ఘని అన్నారు. మండలంలోని మల్కిమియాన్‌పల్లి ప్రాథమిక పాఠశాలను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. ముందుగా పాఠశాల ఆవరణ, పరిసరాల పరిశుభ్రత, హాజరు రిజిస్టర్లు తనిఖీ చేసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఎంఈవో జయశంకర్, ఏఏపీసీ చైర్మన్ సునీత, క్లస్టర్ ఇన్‌చార్జి టీచర్ రవిశంకర్ ఉన్నారు.

ఘనంగా గ్రాడ్యుయేట్ సెర్మని

విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేస్తున్న దృశ్యం

వనపర్తి టౌన్, ఏప్రిల్ 4: వనపర్తి జిల్లాకేంద్రంలోని నారాయణ ఇ-టెక్నో పాఠశాలలో గ్రాడ్యుయేషన్ సెర్మని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. యూకేజీ నుంచి 5వ తరగతి వరకు 150మంది విద్యార్థులు తమ తదుపరి తరగతులకు వెళ్లారు. ఈ సందర్భంగా ఏజీఎం వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సృజనాత్మకతను పెంపొందించుకొని లక్ష్య సాధనలో ముందుకు నడవాలని సూచించారు. కార్యక్రమానికి డాక్టర్ భగవంతురెడ్డి, ఉపాధ్యాయులు హాజరయ్యారు. ప్రిన్సిపాల్ నాయుడు, షర్నికా, లక్ష్మి ఉన్నారు.

ప్రజా సేవకు అంకితమవ్వాలి

వనపర్తి టౌన్, ఏప్రిల్ 4: ప్రభుత్వ ఉద్యోగులకు ఉద్యోగ విమరణ ఎప్పటికైనా తప్పదని శేష జీవితాన్ని ప్రజా సేవకు అంతికమయ్యేలా చూడాలని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయుడు శివారెడ్డి దంపతులను శాలువా పూలమాలతో సన్మానించారు. జిల్లా విద్యాధికారులు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే

గోపాల్‌పేట, ఏప్రిల్ 4 : మండలంలోని ఏదుట్ల శివాలయంలో శుక్రవారం నూతనంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనోత్సవం కార్యక్రమం నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మేఘారెడ్డి హాజరై ఆయన ప్రత్యేక పూజలు చేశారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలపై శిక్షణ

వీపనగండ్ల, ఏప్రిల్ 4 : యాసంగిలో సాగు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తీసుకోవాల్సిన నియమాలు, జాగ్రత్తలపై మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో డీఏవో గోవింద్ నాయక్ శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ ఆయన మాట్లాడుతూ.. ధాన్యంలో తేమ శా తం నిబంధనలు పాటించడం, కొనుగోలు కేంద్రాలకు రైతు లు తెచ్చిన ధాన్యం నిల్వ, రైతులకు కావాల్సిన కనీస అవసరాల ఏర్పాటు వంటి అంశాలపై నిర్వాహకులకు అవగాహన కల్పించారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

పాన్‌గల్, ఏప్రిల్ 4: మండలంలోని పొల్కిచెరువులో శుక్రవారం అనుమానాస్పద స్థితిలో గుర్తుతెలియని మగ వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. మృతి చెందిన వ్యక్తి వయస్సు 40 ఏండ్లు ఉండవచ్చని, మూడు రోజుల కిందటే మృతి చెందినట్లు తెలుస్తోందని ఎస్సై తెలిపారు. ఘటనా ప్రదేశంలో మృతుడి చెప్పులు, శా లువా, కల్లు ప్యాకెట్ ఉన్నదని తెలిపారు. బహిర్భూమికి వెళ్లిన గ్రామస్తులు చెరువులో మృతదేహం పడి ఉందని గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వగా పంచాయతీ కార్యదర్శి నరేశ్ ఆధ్వర్యంలో ఘటనా ప్రదేశానికి చేరుకొని మృతదేహాన్ని బయటికి తీశామని తెలిపారు. ఈ ఘటనపై కేసునమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు. ఆచూకీ కోసం 8712670616 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

అలంపూర్ క్షేత్రాన్ని పర్యాటకంగా తీర్చిదిద్దుదాం

- కలెక్టర్ సంతోష్

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

అలంపూర్, ఏప్రిల్ 4 : అలంపూర్ క్షేత్రాన్ని ప్రముఖ పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుదామని అందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని ఆయా శాఖల అధికారులను కలెక్టర్ సంతోష్ ఆదేశించారు. అధికారులతో కలిసి శుక్రవారం ఆయన అలంపూర్‌లో పర్యటించి స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రాంతాల నుంచి అలంపూర్ క్షేత్రానికి చేరుకునే వారి కోసం జాతీయ రహదారిపై కీలక ప్రదేశాల్లో దిశ నిర్దేశ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. అలంపూర్ చౌరస్తాలో ఫ్లైఓవర్ కింద భాగం (అండర్‌పాస్) పరిశీలించి ఇరువైపులా గోడలపై ఆలయ సంస్కృతి, చరిత్ర ప్రతిబింబేలా పెయింటింగ్ పనులు చేపట్టాలన్నారు. యాత్రికుల సౌకర్యార్థం చౌరస్తాలో ఉన్న ప్రభుత్వ భూములను పరిశీలించారు. రహదారి పక్కన అవెన్యూ ప్లాంటేషన్ చేపట్టాలని అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. జోగులాంబ రైల్వే హాల్ట్ వద్ద నిర్మాణంలో ఉన్న ఆర్చి గేట్‌ను పరిశీలించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అలంపూర్ పట్టణంలోని పాపనాశిని, సంగమేశ్వర ఆలయాలను సందర్శించి ఆలయ పరిసరాల్లో మొక్కలు పెంచి పచ్చదనం ఉట్టి పడేలా చర్యలు మున్సిపల్ అధికారులను చేపట్టాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, దేవాదాయ శాఖ రీజనల్ జాయింట్ కమిషనర్ రామకృష్ణ, ఆర్కిటెక్ట్ సూర్యనారాయణ మూర్తి, శ్రీలేఖ, కేంద్ర పురావస్తు శాఖ అధికారి రోహిణి పాండే, నాగలక్ష్మి, డీపీవో నాగేంద్రం, తాసీల్దార్లు మంజుల, తిరుపతయ్య, మున్సిపల్ కమిషనర్ చంద్ర శేఖర్‌రావు, ఇరిగేషన్ ఏఈ శ్రీనివాసరావు, ఆర్ఎండ్‌బీ ఈఈ కిరణ్‌కుమార్, ఏఈ రాజేశ్వరి, ఆలయ పాలక మండలి కమిటీ సభ్యులు, ఆలయ ఈవో పురేందర్‌కుమార్, ఆర్ఎండ్‌బీ శాఖ, పంచాయతీ రాజ్ శాఖ, అటవీ శాఖ, పురావస్తు శాఖ, మున్సిపల్ శాఖ ఇరిగేషన్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లకుఏర్పాట్లు చేయాలి: కలెక్టర్

మాట్లాడుతున్న కలెక్టర్ ఆదర్శ సురభి

పెబ్బేరు, ఏప్రిల్ 4 : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్మడానికి వచ్చే రైతులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదర్శ సురభి ఆదేశించారు. శుక్రవారం పెబ్బేరు మండలం కంచిరావుపల్లి గ్రామ రైతువేదికలో పీఏసీసీఎస్, ఐకేపీ, పీపీసీ నిర్వాహకులకు ధాన్యం కొనుగోళ్లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాసంగి పంటను తెచ్చే రైతుల కోసం కొనుగోలు కేంద్రాల్లో టెంట్లు, తాగునీరు, కుర్చీలు ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో డీఏవో గోవిందునాయక్, జిల్లా సహకార అధికారి ప్రసాదరావు పాల్గొన్నారు.

ప్రతి నెలా నాణ్యమైన సన్న బియ్యం

ఇక నుంచి ప్రతి నెలా నాణ్యమైన సన్న బియ్యాన్ని చౌకధరల దుకాణాల ద్వారా ప్రభుత్వం పంపిణీ చేస్తుందని కలెక్టర్ ఆదర్శ సురభి చెప్పారు. శుక్రవారం ఆయన పెబ్బేరులోని రేషన్ దుకాణాన్ని, ఎంపీడీవో కార్యాలయాన్ని తనిఖీ చేశారు. కార్యక్రమంలో తాసీల్దారు లక్ష్మీ, ఎంపీడీఓ రవీందర్ పాల్గొన్నారు.

సామాజిక స్పృహను అలవర్చుకోవాలి

మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ ఈశ్వరయ్య

గోపాల్‌పేట, ఏప్రిల్ 4 : విద్యార్థులు విద్యార్థి దశలోనే సామాజిక స్పృహను అలవర్చుకోవాలని వనపర్తి మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఈశ్వరయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో వనపర్తి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ సెల్ ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) స్పెషల్ క్యాంప్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 14వ తేదీ వరకు క్యాంపు నిర్వహిస్తారని యూనిట్ -1, 2 కలిసి మొత్తం 80మంది వలంటీర్లు ఉన్నారన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రామరాజు యాదవ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రూపలక్ష్మి, శ్రీనివాస్, స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం రాందేవ్‌రెడ్డి, ఆర్ఐ ప్రసన్న, పంచాయతీ కార్యదర్శి బాల్‌రాజు, ఏఈవో నాగరాజు, ఏఎస్సై రాములు పాల్గొన్నారు.

గండి అంజన్న సన్నిధిలో రావుల

మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డిని సన్మానిస్తున్న సిబ్బంది

గోపాల్‌పేట, ఏప్రిల్ 4 : మండలంలోని బుద్ధారం గండి ఆంజనేయస్వామిని శుక్రవారం మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి దర్శించుకున్నారు. ఆలయ సిబ్బంది ఆయనను శాలువాతో సన్మానించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాల్‌రాజు, వెంకటయ్య, నాగిరెడ్డి తదితరులు ఉన్నారు.

రావుల పరామర్శ..

జిల్లా కేంద్రంలోని 23వ వార్డుకు చెం దిన శారద విద్యామందిర్ అధినేత, ఉపాధ్యాయురాలు వీఎస్ కళావతి ఇటీవల గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి వారి ఇంటికి వెళ్లికు మారుడు శ్రీను, మురళీ , పాండులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆయన వెంట నందిమల్ల అశోక్, ఉంగ్లం తిరు మత్, రమేశ్, జోహెబ్ హుస్సేన్, సునీల్,శ్రీను ఉన్నారు.

ఆశవర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

మాట్లాడుతున్న పుట్ట ఆంజనేయులు

వనపర్తి టౌన్, ఏప్రిల్ 4: తెలంగాణ ఆశవర్కర్ల సమస్యల పరిష్కారం కోసం పెద్దఎత్తున పోరాటం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు పిలుపునిచ్చారు. ఆశ వర్కర్ల సంఘం కా ర్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షురాలు అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం చాలా రోజులుగా పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, ఆశ వర్కర్ల వెట్టి చాకిరి చేయించుకొని పనికి తగిన పారితోషికం ఇవ్వడం లేదని, కనీసం రూ.18వేలు ఇస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టి రాష్ట్ర ప్రభుత్వం మాటమార్చిందన్నారు. ఇప్పటి వరకు ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించకుండా కాలాయపన చేస్తున్నారని విమర్శించారు. ఆశవర్కర్ల సంఘం జిల్లా కోశాధికారి భాగ్య, సీఐటీయూ అధ్యక్షులు మండ్ల రాజు, దేవమ్మ, మంజుల, శ్యామల, లత, చెన్నమ్మ, కల్పన, జ్యోతి, ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

- బీఆర్ఎస్ రాష్ట్రనాయకుడు : కుర్వ విజయ్‌కుమార్

సమావేశంలో మాట్లాడుతున్న విజయ్‌కుమార్

గద్వాల, ఏప్రిల్ 4 : జిల్లాలో దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని బీఆర్ఎస్ రాష్ట్రనాయకులు కుర్వ విజయ్‌కుమార్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో పైలట్ ప్రాజెక్టు కింద జిల్లాలోని 13 మండలాల్లో మండలానికి ఒక గ్రామాన్ని మాత్రమే ఎంపిక చేయడమంటే స్థానిక ఎన్నికల్లో మళ్లీ ఓట్లు దండుకోవడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం 1,40,413 మంది లబ్ధిదారులు దరఖాస్తు చేసుకుంటే పైలట్ ప్రాజెక్టు కింద జిల్లాలో కేవలం 1,534 మంది లబ్ధిదారులకే మాత్రం ఇండ్లు మంజూరి చేయడం దారుణమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16నెలలు కావస్తున్నా ఇప్పటి వరకు ఒక్క లబ్ధిదారుడికి కూడా ఇళ్లు మంజూరు చేయలేదని ఆరోపించారు. ఇక్కడి ఎమ్మెల్యే అభివృద్ధి కోసం పార్టీ మారానని చెప్పాడని పార్టీ మారిన తర్వాత గద్వాల నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి చేశాడో ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రస్తుతం తయారు చేసిన ఇందిరమ్మ జాబితాలో అందరూ కాంగ్రెస్ వారే ఉన్నారని ఆరోపించారు. అర్హులైన లబ్ధిదారులకు ఇండ్లు మంజూరు చేయించడంలో ఎమ్మెల్యేలు ప్రభుత్వంపై ఒత్తిడి ఎందుకు చేయడం లేదన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే కాం